

## నూతన దుర్గామాత ఉత్సవ కమిటీ నియామకం

భువనగిరి, సెప్టెంబర్ 13 ( వాయిస్ టుడే) యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం రోజున సమావేశమై గత 13 సంవత్సరాలుగా గ్రామ బొడ్రాయి సెంటర్లో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసి గణపతిని ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు నూతన అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ 2023 కు సలహాదారులుగా గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , శెట్టి యాదగిరి యాదవ్ (సుప్రీం ) , గౌరవ అధ్యక్షులుగా గుండు ముత్తయ్య గౌడ్ , అధ్యక్షులుగా ముద్దసాని ఉపేందర్ గౌడ్ , ఉపాధ్యక్షులుగా జక్కుల చంద్రయ్య యాదవ్ , కళ్లెం సాగర్ , నోముల భాను యాదవ్ , పబ్బాల చిన్న , మాటూరి శంకర్ , ప్రధాన కార్యదర్శిగా నీల పోశెట్టి గౌడ్ (జెమిని) , సహాయ కార్యదర్శి గుండు రవి గౌడ్ , పతంగి అరవింద్ , నోముల నర్సింహా యాదవ్ , పబ్బాల సంజీవ , చుక్కల రామారావు , కోశాధికారిగా బబ్బురి సురేష్ గౌడ్ (చిన్న) , సహాయ కార్యదర్శులుగా కోల సందీప్ , యాకూబ్ , కోటా సుధాకర్ , ఉత్సవ ప్రచార కార్యదర్శిగా స్వర్గం శివ నేత లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గుండు ముత్తయ్య గౌడ్ తెలియజేశారు. గతంలో మాదిరిగా పెద్ద ఎత్తున ఉత్సావలు నిర్వహిస్తున్నట్లు నూతన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## సరైన వేతనాలు లేక అవస్థలు పడుతున్న కాంటేజెంట్ వర్కర్లు

గంభీరావుపేట సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే ప్రతినిధి) : రాష్ట్రంలోని పలు మండల కేంద్రాలలో మరియు గ్రామాలలో ఉన్న కేంద్రాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు బేసిక్ పై కాంటే జెంట్ గా చేస్తున్న సరైన వేతనాలు లేక బతికీడుస్తున్నట్లు తెలియజేశారు. 1986 సంవత్సరం నుండి ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి ప్రస్తుతం ఉన్న జీతాలు ఐదు వేయిల రెండు వందల రూపాయలు చాలీచాలక పూట గడవక వెలదీస్తున్నారని, ఆకాశాన్నంటిన ధరలతో కుటుంబాలు గడవక అయోమయ పరిస్థితిలో ఉన్నట్టు కాంట్రాక్టు సిబ్బంది తెలియజేశారు. గత ముప్పై రెండు సంవత్సరాల నుండి సర్వీస్ చేస్తున్న వారికి ఉన్నవారినందరిని రెగ్యులరైజ్ చేయాలని వారు వేడుకున్నారు. రాష్ట్రంలో ఆరు వేల ఐదు వందల కాంటిజెంట్ వర్కర్లు ఉన్నట్లు ప్రస్తుతం దాదాపు నాలుగు వేల వర్కర్లు విధులు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు టి .బాలరాజు, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు ఎల్ల శ్రీనివాస్ లు తెలిపారు. సర్వీసును కోల్పోయిన వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా అన్నారు.212 జీవో ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## ఘనంగా ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

ముస్తాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి) ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో మండల బీసీ సంఘం అధ్యక్షులు కదిరె స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు మద్దికుంట బీసీ నాయకులు కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు బీసీల కోసం బీసీల హక్కుల సాధనకై అతని యొక్క జీవితాన్ని త్యాగం చేసినటువంటి మహెూన్నత గొప్ప వ్యక్తి అదేవిధంగా బీసీలకు అనేక పథకాల కోసం పోరాడి సాధించినటువంటి వ్యక్తి ఆర్ కృష్ణన్న ఎస్సీ ఎస్టీ బీసీల యొక్క బడుగు బలహీన వర్గాల యొక్క పేద ప్రజల యొక్క జీవితాలు బాగుపడాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని విద్యార్థులందరికీ చదువు అందాలని పేద ప్రజలు పట్టణాలకు వచ్చి చదువుకునేటువంటి అవకాశం కోసం పోరాడి సంక్షేమ హాస్టళ్లను సాధించినటువంటి వ్యక్తి అదేవిధంగా స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విషయంలో అనేక పోరాటాలు చేసి సాధించినటువంటి వ్యక్తి ఆర్ కృష్ణయ్య నర్సరీ నుండి మొదలు పెడితే పీహెచ్డీ వరకు అనేక అనేక పథకాలు సాధించిన వ్యక్తి అత్యధిక జనాభా శాతం ఉన్నటువంటి బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని 50% పోరాటం చేసేటువంటి వ్యక్తి మన బీసీల ముద్దుబిడ్డ అదేవిధంగా రాజ్యాధికార సాధన దిశగా పోరాటం చేయాలని అన్నారు ఆర్ కృష్ణ య్య నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధికార ప్రతినిధి జింక ఎల్లం శ్రీనివాస్ ఎల్లగౌడ్ కదిరె సత్య గౌడ్ కిషన్ గౌడ్ పరశు రాములు రాజు వేణు రంజిత్ చందు మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్స్ BIS అవగాహన సదస్సులో తెలంగాణ కన్స్యూమర్ ఫోరం



దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13 ఈరోజు మౌలాలి బి ఐ ఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో అవగాహన సదస్సులో పాల్గొన్న తెలంగాణ వినియోగదారుల రాష్ట్ర అధ్యక్షుడు అంబు రాథోడ్ మరియు జాతీయ కన్వీనర్ సింపుల్ రాథోడ్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర కమ్యూనిటీ సభ్యులు మరియు వివిధ జిల్లాల ప్రెసిడెంట్లు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్న బి ఐ ఎస్ అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా BIS సీనియర్ డైరెక్టర్ & హెడ్ KVరావు మరియు BISడిప్యూటీ డైరెక్టర్ రాజేష్ అలాగే BISసైన్సిస్ట్ విదిష, అభి సాయి పాల్గొని వచ్చినటువంటి తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులకి బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్స్ పూర్తి అవగాహన కల్పించి వచ్చినటువంటి కన్స్యూమర్ ఫోరం సభ్యులకు బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్స్ విషయంలో అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాలని కోరారు సీనియర్ డైరెక్టర్ కెవి రావు గారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ వినియోగదారుల ఫోరం రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోత్వాల్ దయానంద్ రాష్ట్ర మీడియా ప్రెసిడెంట్ డాక్టర్ పెంట%శీ% స్వామి, రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ సలహాదారులు ఏకాంబరం సెక్రటరీ శంకుంతల, ఈశ్వర్, వంశీధర్ ,శంకర్, మౌర్య, యాదయ్య, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి



కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 13( వాయిస్ టుడే): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుపై అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ కమిటీ ఆదేశం మేరకు పార్లమెంట్ కమిటీ అద్వర్యంలో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కల్యాడపు ఆగయ్య అధ్వర్యంలో కరీంనగర్ కార్కానగడ్డ గాంధీ విగ్రహం కూడలి వద్ద పార్టీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాల్గొన్న పార్టీ నాయకులు చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, చంద్రబాబు నాయుడును బేషరతుగా విడుదల చేయాలని అన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కల్యాడపు ఆగయ్య మాట్లాడుతు ఏపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన అధికారాన్ని అడ్డంపెట్టకుని చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను బానాయించడం సిగ్గు చేటని అన్నారు. దేశంలో ఎవరు పాల్పడని విధంగా ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడలేదా16. నెలలు జైలు జీవితం అనుభవించలేదా,అలాంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమ కేసుల్లో ఇరికించడం ఎంతవరకు సబబు జవాబు చెప్పాలని డిమాండ్ చేస్తూన్నాం అన్నారు. ఇది అన్యాయం కాదా ఈది ఎంతవరకు న్యాయమో ప్రజలే నిర్ణయిస్తారు.రాబోయే ఎన్నికల్లో ఓటమి అంచున ఉన్న ముఖ్యమంత్రి రాజకీయ లబ్ధికోరకే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయాలని ప్రయత్నించడం ఆయన రాజకీయ ప్రతికారానికి ఓ నిధర్శనం అనిఆన్నారు. మీరు తవ్వుకొన్న గుంతలో మీరే పడిపోయే సమయం ఆసన్నమైందనిఆన్నారు. మీరు ఎన్ని ఎత్తులు వేసిన అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీని దెబ్బతీయ డానికి నితరం కాదు, ని అబ్బతరం కుడాకాధని తెలుసుకో మరొక మారు మీకు జైల్ జీవితం గడిపే రోజులు దగ్గరలోని వున్నాయని తెలుసుకో, రాబోయే ప్రజా విప్లవాన్ని ఎవరు ఆపలేరు తెలుగుదేశం పార్టీ విజయ కాయం. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం కాయం, మీ ఐదేళ్ల పాలనలో జరిగిన అవినీతి ప్రజల ముందుకు రావడం, ప్రజాకోర్టులో మీ పాపం పండడం కాయం అని తెలుసుకో అధికారం ఎవరి సొత్తు కాదు అని ఆన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాడపు ఆగయ్య, అవునూరి దయాకర్ రావు, దామెర సత్యం, సందబోయున రాజేశం, తీగుట్ల రమేష్ కుమార్, సాయిల్ల రాజమల్లయ్య, ఎలి మిల్ల కిషన్, తాటికొండ శేకర్, బోలుమల్ల సదానందం, దాసరి రామ కృష్ణారెడ్డి, రోడ్డ శ్రీధర్, రో డ్డ శ్రీనివాస్, ఈట్ట మల్లేశం, అన్న వెని రజిత,వేముల రాజేశం, మేకల రాయమల్లు, తుంగ బాబు, ఎస్ కె నసీర్, ఎస్ కేసమీర్, సానది మునిరాజు, బొట్ల భారతమ్మ పాల్గొన్నారు.



## భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్

### మళ్లీ ఆశీర్వదించాలి: మేయర్ సునీల్ రావు

కరీంనగర్ సెప్టెంబర్ 13(వాయిస్ టుడే)కరీంనగర్ నగరం అభివృద్ధి ఇలాగే నిరంతర ప్రక్రియగా కొనసాగాలంటే అభివృద్ధి ప్రధాతలైన గంగుల కమలాకర్, వినోద్ కుమార్ లను నగర ప్రజలు మళ్లీ ఆశీర్వదించాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు పిలుపునిచ్చారు. బుదవారం 39వ డివిజన్ లో పర్యటించారు. విద్యానగర్ శివారు ప్రాంతంలో కార్పోరేటర్ కొండపల్లి సరిత సతీష్ తో కలిసి మొదటగా స్థానిక పద్మావతి వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి పత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుచున్నారు. అనంతరం విద్యానగర్ పలు కాలనీల్లో పాదయాత్ర చేస్తూ డివిజన్ ప్రజలను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న డ్రయినేజీ సమస్యలను పరిశీలించి, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కార్పోరేటర్ సరిత సతీష్ డివిజన్ ప్రజలతో కలిసి నగరపాలక సంస్థకు చెందిన 75 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్లు, ఎస్ డబ్లుజీ డ్రయినేజీ పైపులైన్ పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ..మూడున్నర సంవత్సరాల మా పాలకవర్గంలో కరీంనగర్ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ గ్రాంట్ల రూపంలో 2 వేల కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలు, మంత్రి కేటీఆర్ సహకారంతో నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి మూల స్థంబాలైన మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మెన్ వినోద్ కుమార్ కారణం అన్నారు. నగర అభివృద్ధి దాతలైన ఇద్దరి నాయకులను వచ్చే ఎన్నికల్లో నగర ప్రజలు ఆశీర్వదించి వారి చేతులు మరింత బలోపేతం చేయాలన్నారు. ఇటీవల మంత్రి గంగుల కమలాకర్, వినోద్ కుమార్ ల చొరవతో వచ్చిన రూ.133 కోట్ల నిధుల పనులను డివిజన్ వారిగా ప్రారంభం చేస్తున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో విలీన గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులన్ని ఈ నిధులతో పూర్తి చేస్తామని తెలిపారు. ఎక్కడైనా క్రిటికల్ గ్యాప్స్ పనులు కూడా చేస్తామని అన్నారు. నగరాన్ని ఇంకా అభివృద్ధి చేసుకోవాలని, ఇద్దరు నాయకులను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడిగా కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి నియమకం

### నియామక పత్రాన్ని అందజేసిన దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్ రావు



దుబ్బాక వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 13 సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ అధ్యక్షునిగా నియామకమయ్యారు ఈరోజు స్థానిక దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని నియమక పత్రాన్ని దుబ్బాక ఎమ్మెల్యే రవనందన్ రావు అందించారు. కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అతిపెద్ద బాధ్యత అప్పజెప్పిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ ప్రతిష్టత కోసం ఎల్లప్పుడు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లాలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ గోపి



కరీంనగర్ సెప్టెంబర్ 13 (వాయిస్ టుడే)నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లాలో అయుష్మాన్ భవ కా ర్య క్ర మా ల ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించగా, జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ గోపి వీక్షించారు. దృశ్య మాద్యమం ద్వారా రాష్ట్రపతి మాట్లాడుతూ..ఆయుష్మాన్ భవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించబడుతుందని, కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని హెల్త్ వెల్నెస్ సెంటర్స్, ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాలలో హెల్త్ మేళాలను నిర్వహించబడునని, ఈ హెల్త్ మేళా పేద, మధ్యవర్గ ప్రజలకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా స్వచ్ఛత అభియాన్ చేపట్టి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, దీని ద్వారా ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగుపరచడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆరోగ్య సేవలు పొందే విధంగా పాటుపడాలని వైద్య ఆరోగ్య సిబ్బందిని, ఇతర ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితాదేవి, జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ కృష్ణ ప్రసాద్, ప్రోగ్రాం అధికారులు, జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని చెప్పి మాట తప్పిన కెసిఆర్ సర్కార్

**సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి.**

**ఉద్యోగ భద్రత, కనీస వేతనం అమలయ్యేవరకు బీజేపీ వెంట ఉండి పోరాడుతుంది.**

**కెసిఆర్ సర్కార్ కు బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి అల్టీమేటం.**




కరీంనగర్ సెప్టెంబర్ 13( వాయిస్ టుడే):గత 15 ఏళ్లుగా తెలంగాణలోని విద్యశాఖలోని సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్దతిలో వివిధ హెూదాల్లో 22,000 కు పైగా ఉద్యోగులు విధులు నిర్వహిస్తుంటే ఎన్నికల సమయంలో కెసిఆర్ సర్కార్ వారికి ఇచ్చిన హామీ రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం చెప్పిన మాటను తక్షణమే నిలుపుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపి రాష్ట్ర ప్రభుత్వానికి అల్టీమేటం జారీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని మాయమాటలు చెప్పి కాంట్రాక్టు ఉద్యోగులందరు నిట్ట నిలువునా మోసం చేసి నేడు రోడ్డున పడే విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవహారిస్తున్నారని బేతి మహేందర్ రెడ్డి ద్వజమెత్తారు. మన పక్క ఉన్న తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో అక్కడి ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి మినిమం 23,500/- నుండి 50,000/- వరకు రూపాయల వేతనం ఇస్తుంటే కెసిఆర్ సర్కార్ మాత్రం 11,500/- నుండి 23,500/- వరకు మాత్రమే వేతనం ఇస్తూ శ్రమ దోపిడీకి ఈ రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతున్నాదని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. దేశంలోని మిగతా రాష్ట్రాలలో కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి వారికి కనీస వేతనం 50,000/- వరకు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పిస్తున్నారని ఈ సందర్బంగా మహేందర్ రెడ్డి తెలియజేసారు. ఇక కెసిఆర్ సర్కార్ లోని మంత్రివర్గం నోట్లో నాలుక లేని వాళ్లు, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేని దద్దమ్మలవలే ఉంటూ దీక్ష శిబిరాల ముందు నుండి ఏ.సి కార్లలో తిరుగుతూ కనీసం పరామర్శించే ధైర్యం, దమ్ములేని వాళ్లు మనల్ని పరిపాలిస్తుంటే సిగ్గేస్తుందని బేతి మహేందర్ రెడ్డి ఘాటు ఆరోపణలు చేశారు. ఇప్పటికైనా కెసిఆర్ సర్కార్ విద్య శాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో తెలంగాణ బీజేపీ వారికి అండగా నిలిచి కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా పోరాడుతుందని కెసిఆర్ సర్కార్ ను బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.